క్లుప్తంగా

సీఎం కేసీఆర్‌కు పాదాభివందనం

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసి కార్మికులు, ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన మహానేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామని ఆర్టీసీ తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరిమి రామావతారం, అయితరాజు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ సీసా నరసయ్య అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంతో కాలంగా ప్రభుత్వంలో విలీనం చేయాలని ఉద్యమాలను చేశామని, నేటికి కేసీఆర్ ద్వారానే ఈ లక్ష్యం నేరవేరిందన్నారు. వారి వెంట సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ కలియుముల్లా, హైదరాబాద్ జోనల్ కార్యదర్శి బొల్లెపల్లి పాపరాజులతో పాటు పలువురు నాయకులు తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగార్జునసాగర్ : జ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ విభాగాల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రచారి తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్ల కొరకు విద్యార్థులు దోస్త్ వెబ్‌సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకొని కళాశాలలో దరఖాస్తులు సమర్పించి నేరుగా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. దోస్త్ రిజిస్ట్రేషన్‌కు ఈ నెల చివరి తేదీ అని తెలిపారు. ఈ కళాశాలలో బాలురకు మాత్రమే ప్రవేశాలు ఉంటాయని హాస్టల్ వసతి ఉందని తెలిపారు. భోజన వసతితో పాటు యూనిఫామ్‌తో సహా ఉచితంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇతన వివరాలకు సెల్‌నంబర్ 8500884609ను సంప్రదించవచ్చని తెలిపారు.

వేములపల్లి వాసికి డాక్టరేట్


మోహన్‌రెడ్డి

వేములపల్లి: మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన మద్దిరాల మోహన్‌రెడ్డి కాకతీయ యూనివర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పొందారు. కాకతీయ యూనివర్సిటీలో రాజనీతిశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం పర్యవేక్షణలో 'రీజినల్ మూమెంట్స్ అండ్ ఓటింగ్ బిహేవియర్ – ఏ స్టడీ ఇన్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి తనకు డాక్టరేట్ ప్రకటించినట్లు మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రటకనలో పేర్కొన్నారు. మోహన్‌రెడ్డి డాక్టరేట్ పొందడం పట్ల అతడి తండ్రి రంగారెడ్డితో పాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్‌షిప్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు ఎన్‌టీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా అంతరాలకు అతీతమైనది స్నేహమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉమామహేష్, పంతులాల్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, వైఎస్ కరుణాకర్, భాస్కర్‌రెడ్డి, సురేష్, వాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ధర్నా

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ నుంచి యాద్గార్‌పల్లి మీదుగా తడకమళ్ల వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య మాట్లాడారు. అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును వేయాలని కోరారు. నాయకులు భరత్, కొండల్, చంద్రమ్మ, జ్యోతి, సందీప్, సైదులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

పెద్దవూర : మండలంలోని చింతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి మండలంలోని చింతపల్లి తండాకు చెందిన విశాఖపట్నం ఆర్టీఓ జటావత్ రాంకుమార్, తుంగతుర్తి ఎంపీటీసీ జటావత్ జ్యోతికృష్ణలు ఆదివారం రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది పంచాంగ వైభవ బ్రహ్మ అవార్డు ప్రదానం

మిర్యాలగూడ : ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణులు, పంచాంగం శ్రావణ బ్రహ్మ అవార్డుతో పాటు సువర్ణ కంకణాన్ని బహూకరించారు. ఆదివారం హైదరాబాద్‌లో రుద్రాక్ష వైభవం, ఆధ్యాత్మిక పీఠం, లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రముఖ నటుడు, సైకాలజిస్టు మోటివేటర్ ప్రదీప్ ఈ అవార్డును సువర్ణ కంకణాన్ని పెండ్యాల హనుమంతరావు అందించి సన్మానించారు. హనుమంతరావుకు అవార్డు దక్కడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్


మిర్యాలగూడటౌన్ : నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



హాలియా : వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో..

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరాచారి, విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడగోజు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చేర్యాల వెంకటాచారిలు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ (జయశంకర్)చౌరస్తా వద్ద ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాసాచారి, రవీంద్రచారి, ఏడుకొండలు, కోటయ్య, వాసుదేవాచారి, వెంకటాచారి, బిష్మాచారి పాల్గొన్నారు.

డిండి : తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ అని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం, స్థానిక గ్రంథాలయ ఆవరణలో నిర్వహించిన జయశంకర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ డానియల్, సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతిని పురస్కరించుకోని ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సంగీత, అనిత, నిర్మల, సైదులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని సందర్భంగా కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, మంగ్యానాయక్, ఎండీ.ఖదీర్, రమావత్‌సేవానాయక్, రవి పాల్గొన్నారు.

హాలియా: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, హాలియా ప్రధాన సెంటర్‌లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద సైదులురావు గౌతంలు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురభి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, అరవింద్, రవీందర్, వెంకటేశ్వర్లు, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

త్రిపురారం : ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకను మండలంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయంలో అలాగే త్రిపురారం గ్రామ పంచాయతీలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయ శంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సైదులు, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ హుస్సేన్, ఎంపీఓ భిక్ష రాజ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దవూర : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ కట్టా వెంకటరంగారెడ్డి తన సిబ్బందితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దండా శ్రీనివాస్‌రెడ్డి, కాటేపల్లి రమేష్‌గౌడ్, కోట అంజి, ఈదయ్య పాల్గొన్నారు.


మాడుగులపల్లి : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ఈ రామిరెడ్డి, అకాడమి కో ఆర్డినేటర్ వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్. కోటయ్య, జె. నరేందర్‌రెడ్డితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు.

మాడుగులపల్లి : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దండ జితేందర్‌రెడ్డితో కలిసి ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మల్లయ్య, అటెండర్ సురేష్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వేములపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..


డిండి : ఎంపీడీఓ కార్యాలయంలో..


పెద్దవూరలో..

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

చింతపల్లి : రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్ మార్కెట్ యార్డులో రూ.2.25కోట్లతో నిర్మిస్తున్న కూరగాయల దుకాణ సముదాయాల నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే వ్యవసాయ మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. వ్యవసాయ మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారని, కాని తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు తీరాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగదీశ్వర్, ఎంపీపీ భవాని పవన్‌కుమార్, జెడ్పీటీసీ ఏవీ.రెడ్డి, వైస్ చైర్మన్ గోపిడి క్రిష్టారెడ్డి, కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాస భాస్కర్, పులిరాజు నిరంజన్, యాదయ్య, జోగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే

చింతపల్లి : . తెలంగాణలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని పాలంతండాకు చెందిన వంద మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి క్రిష్టారెడ్డి, ఉజ్జిని నరేందర్ రావు, మాస భాస్కర్ తదితరులున్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, ప్రభాకర్‌రెడ్డి

నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్


లోక్యాతండాలో వృద్ధుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న బుసిరెడ్డి పాండురంగా రెడ్డి

త్రిపురారం : నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందని, యువత సామాజిక సేవ కార్యాక్రమాలను చేయడానికి ముందుకు రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బెజ్జికల్, చెన్నాయిపాలెం, గుడి తండా, వస్రాంతండా, సత్యంపాడు తండా, అల్వాల పాడ్, రాజేంద్రనగర్, బుడ్డి తండా, బోర్రాయి పాలెం, అప్పలమ్మగూడెం, లోక్యా తండా, సీత్యా తండా, రాగడప, లచ్య తండా, కాపు వారి గూడెం, పాల్తి తండా, అంజన పల్లి గ్రామాలల్లో 62మంది నిరుపేద కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.5వేలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు అనంత రెడ్డి, యడవెల్లి దిలీప్ రెడ్డి, అంకతి వెంకట్ రమణ, బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి, అజయ్, అశోక్, రవి, జగదీష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు నివాళి

నాగార్జునసాగర్ : ప్రజాయుద్ధనౌక, ప్రజాగాయకుడు గద్దర్ మరణం దళిత, గిరిజన, బడుగు ,బలహీనవర్గాల పేద ప్రజలకు తీరని లోటని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్‌లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఆయన వెంట పెద్దవూర మండల మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయక్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్ రెడ్డి, కృష్ణానాయక్ పాండునాయక్, గౌనిరాజారమేశ్‌యాదవ్, పగడాల నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, శౌరినాయక్, బిక్కునాయ, బాబునాయక్, హచ్చునాయక్, శౌరినాయక్, హన్మంతరెడ్డి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అధ్యయన వేదిక (తెస్సా) ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా తెస్సా కవులు మాట్లాడుతూ గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజితం చేశారని అన్నారు. ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. సంతాపం తెలిపిన వారిలో వాసుదేవరావు, ఉడత సలేశ్వర్ యాదవ్, రంజాన్‌బేగ్ తదితరులున్నారు.


నాగార్జునసాగర్ : గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జైవీర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ప్రజాగాయకుడు గద్దర్ అకాల మృతికి సంతాపం తెలిపిన అనంతరం వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టీటీఎఫ్ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, మాలమహానాడు .ఆతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, సంఘాల నాయకులు నాగరాజు, మధు, జోసఫ్. పున్నమ్మ, వెంకటేశ్వర్లు, ఆశోక్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గుర్రంపోడు : మండలంలోని ఘాశీరాంతండాకు చెందిన పది కుటుంబాలకు చెందిన యువకులు ఆదివారం నాగార్జునాసాగర్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ గిరిజన నాయకుడు రమణానాయక్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో మిస్టేక్ చిత్ర యూనిట్ సందడి


మాట్లాడుతున్న హీరో అభినవ సర్దార్

దేవరకొండ: హీరో, నిర్మాత కేతావత్ అభినవ సర్దార్ స్వీయ దర్శకత్వంలో రూపొందించిన మిస్టేక్ చిత్ర యూనిట్ సభ్యులు ఆదివారం దేవరకొండలో సందడి చేశారు. స్థానిక వెంకటేశ్వర థియేటర్‌లో ప్రదర్శిస్తున్న మిస్టేక్ చిత్రాన్ని అభినవ సర్దార్‌తో పాటు పలువురు చిత్ర నటీనటులు వీక్షించారు. ఈ సందర్భంగా హీరో అభినవ సర్దార్ మాట్లాడుతూ.. దేవరకొండ ప్రాంతానికి చెందిన తనను, తన సినిమాలను ఆదరించాలని ఆయన కోరారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నటులు లోహిత్, తాన్య, కరిష్మా తదితరులున్నారు.

మండల, పంచాయతీల ఏర్పాటుపై హర్షం


పెద్దఅడిశర్లపల్లి : సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజలు


పెద్దవూర : పూల్యాతండాలో స్వీట్లు తినిపించుకుంటున్న తండావాసులు

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ ప్రభుత్వం శనివారం రాత్రి గుడిపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆదివారం గుడిపల్లిలో మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఏడాది నుంచి మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో గుడిపల్లి మండల ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు స్పందించి స్థానిక నాయకుల సహకారంతో మండల ఏర్పడటంపై గుడిపల్లి వాసుల హర్షం వ్యక్తం చేశారు.

పెద్దవూర : మండలంలోని సంగారం, పూల్యాతండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చుతూ, మిఠాయిలు పంచుకున్నారు. మండలంలోని నీమానాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పూల్యాతండా, మల్లెవానికుంటతండాను కలిపి పూల్యాతండా గ్రామ పంచాయతీని, పెద్దవూర గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సంగారం గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఆయా తండాల వాసులు ఎమ్మెల్యే భగత్‌కు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే భగత్ స్పందించి జిల్లా కలెక్టర్‌కు, మంత్రికి విన్నవించటంతో ప్రభుత్వం సంగారం, పూల్యాతండాలను జీపీలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనునాయక్, సీతారాం, చంద్రశేఖర్, మోతీరాం, సక్రాం పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు వైద్య పరీక్షలు

మాడుగులపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కార్మికశాఖ గుర్తింపుకార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులకు ఆదివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 150మంది కార్మికులు హాజరై రక్త, మూత్ర, షుగర్, థైరాయిడ్, హెచ్‌బీ1సీ, హెచ్ఐవీ, కిడ్నీ, లివర్ ఫంక్షన్ తదితర సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారం రోజుల తరువాత ఆయా వ్యక్తుల వైద్య పరీక్షల నివేదికలను వారికి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్‌సీ జిల్లా కో ఆర్డినేటర్ చిరుమర్తి శ్రీనివాస్, వైద్యుడు మహేష్, సిబ్బంది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మిర్యాలగూడ అర్బన్ : రైల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి తిరువనంతపురం వెళ్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ రైల్లో ఎస్ 10 బోగీలో ప్రయాణిస్తున్న సుమారు 50ఏళ్ల వ్యక్తి చలనం లేకుండా ఉండటంతో గుర్తించిన తోటి ప్రయాణికులు రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సైతం అతడి ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో రైలును నిలిపి బాధితుడిని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి వద్ద టికెట్ పాటు ఎలాంటి గుర్తింపు కార్డులు లభ్యం కాలేదని మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు రైల్వే ఎస్ఐ తెలిపారు. కాగా ఈ ఘటనతో శబరి ఎక్స్‌ప్రెస్ రైలు మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో 34 నిమిషాల పాటు నిలిచిపోయింది.

మరోసారి భగత్ ఎమ్మెల్యేగా గెలవాలని పాదయాత్ర

హాలియా : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా నోముల భగత్ మరోసారి గెలవాలని ఆకాంక్షిస్తూ మండలంలోని అనుముల గ్రామానికి చెందిన బూరం మల్లేష్ శనివారం హాలియా పట్టణం నుంచి కోదాడ మండలం ఎర్రవరం బాల ఉగ్రనర్సింహాస్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టాడు. ఆయన పాదయాత్రను స్థానిక నాయకులు ప్రారంభించి మద్దతు తెలిపారు.

త్రిపురారం : నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యకర్త భూర మహేష్ హాలియా నుంచి ఎర్రవరం ఉగ్ర నరసింహస్వామి గుడి వరకు పాదయాత్ర చేపట్టాడు. ఈ పాదయత్ర ఆదివారం త్రిపురారం చేరుకుంది. దీంతో మండల బీఆర్ఎస్ కార్యకర్తలు మహేష్ పాదయాత్రకు మద్దతు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి అండగా యువత


ఆర్థిక సాయం అందజేస్తున్న యువత

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి గ్రామ యువత అండగా నిలిచారు. మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన ధరావత్ మోతీలాల్ కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన భార్య ధరావత్ రాజీ ఇటీవల ఆపరేషన్ చేయించుకోగా ఆ ఆపరేషన్ ఫెయిల్ కావడంతో మంచానికే పరిమితమైంది. నెలసరి మందులు కూడా తెప్పించుకోలేక ఒక పక్క పూట గడవక దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని గమనించిన గ్రామ యువత వాట్సాప్, సామాజిక మాద్యమాలల్లో సదరు కుటుంబ పరిస్థితిని ఇతరులకు చేరవేసి రూ.40వేలు జమ చేశారు. ఆ నగదుతో పాటు క్వింటా బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు ఆదివారం ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా యువతను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవి, జటావత్ శ్రీను, హరినాయక్, సర్దార్, కోటేష్, సూరిబాబు, ఉపేందర్, భరత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవూర : మండలంలోని తెప్పలమడుగు గ్రామానికి చెందిన యాదాల కొటయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్ తెప్పలమడుగు గ్రామానికి వెళ్లి కోటయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జానపాటి లక్ష్మణ్, పెద్దులు, చెన్నయ్య, శంకర్, రామలింగయ్య, నాగయ్య, కండల్, శివ, సైదయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

క్రిస్టియన్లకు సహకారం అందిస్తా

నిడమనూరు : అన్ని వర్గాల వారి మాదిరిగానే క్రిష్టియన్లకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని బీఆర్ఎస్ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ అన్నారు. మండలంలోని ముకుందాపురం చర్చిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెం రంజిత్ యాదవ్‌ను చర్చి పాస్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


మిర్యాలగూడ టౌన్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


నిడమనూరులో ఆనాటి గురువులతో పూర్వ విద్యార్థులు

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని ప్రగతి విద్యాలయంలో 2001–02 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తాము పాఠశాలలో చదువుకున్న సమయంలో అనుభవాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులున్నారు.

నిడమనూరు : నిడమనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996–97 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆనాటి గురువులను ఈ సందర్భంగా సత్కరించారు. ఆ కార్యక్రమంలో గురువులు కుబేరుడు, యాదగిరి, రంగారెడ్డి, సీతయ్య, యాకూబ్, నర్సింహ్మ, లింగయ్య, మస్తాన్, పూర్వ విద్యార్థులు రాపోలు పరమేష్, సింగం వెంకన్న, రాము, శ్రీనివాస్, విజయలక్ష్మి, నిరంజని, ఉజాత, శంకర్, రవికుమార్, అయోధ్య, గిరిబాబు, హరినాథ్ తదతరులు పాల్గొన్నారు.


దేవరకొండ: గురువులను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం తడకమళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1995–96 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఆనాటి గురువులు ఎస్‌కె గులాం రసూల్, జి. అచ్చిరెడ్డి, పోరెడ్డి ఇంద్రారెడ్డి, అనంతుల నాగయ్య, కొత్తపల్లి జోషఫ్‌లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాచకొండ రవీందర్, ఓంకార్, నాగబాబు, సైదులు, సింగు సైదులు, రమేష్, గీత, చంద్రకళ, ఖలేదా ఉన్నారు.